

దోమ మండలంలోని అయినాపూర్‌లో..



వికారాబాద్ నియోజకవర్గం ధారూరుస్టేషన్‌లో..



వికారాబాద్‌లో బీఆర్‌టీయూ నేతల ప్రచారం..

# జోరుగా..హుషారుగా..

- కాసానికి మద్దతుగా ప్రచారం
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



తాండూరు రూరల్: నారాయణపూర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

తాండూరు రూరల్ మే 7: దేశ చరిత్రలోనే అతిపెద్ద మోసంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నిలిచాయని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండలం నారాయణపూర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. వారెంటీలు లేని ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయిందని ఎద్దేవా చేశారు. తాగునీరు, సాగునీరు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. తాను బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన నిధులను సద్వినియోగం చేసుకునే చేతకాక పనులు నిలచిపోయాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనన్నారు. ఎన్నికలు ఎప్పుడు ఉంటే అప్పుడు రంజిత్ రెడ్డి తాండూరులో ప్రత్యక్షం అవుతారన్నారు. బీఆర్‌ఎస్‌పై నేటికి చెరగని ఆదరణ ఉందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలకు ప్రజలను దూరం చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనన్నారు. రైతుల ఉసురు తగిలిన ప్రభుత్వం ఎంతో కాలం నిలవదన్నారు. రామ మందిరం పేరుతో బీజేపీ ఓట్లు అడగడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో అందరం ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌రు గెలిపించి పార్లమెంటుకు పంపుదామన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో సబ్బండ వర్గాలకు పెద్దపీట వేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాశంకర్, శకుంతల, జడ్పీటీసీ గౌడి మంజుల, రాకేశ్ గౌడ్, గౌడి వెంకటేశం, తలారి యాదప్ప, కేశవరెడ్డి, వెంకటరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు :** ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ లు ఒరగబెట్టిందేమీ లేదు...నమ్మి ఓటేసిన ప్రజలను ముంచుడు తప్ప అని తాండూరు నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నేతలు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని తాండూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రచారం చేయగా, తల్లీ ప్రమోదిని తాండూరు పట్టణంలో ప్రచారం చేశారు. యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నమ్మి 'చెయ్యి' గుర్తుకు ఓటేస్తే ఇప్పుడు ఎంత గోస పడుతున్నామో తెలుస్తుంది కదా అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను వారికి ఇస్తే కుక్కలు చింపిన ఇస్తురు లెక్క చేస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరిన్ని ఇబ్బందులు తప్పవన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే అన్నివర్గాలకు మేలు జరిగిందని తెలిపారు. అందుకు బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటే అభివృద్ధిని సాధించుకుంటామన్నారు.

**దోమ:** మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో స్థానిక ఎంపీటీసీ విజయా ఆంజనేయులు గ్రామ బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ప్రచారం చేయగా, దిర్సంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ శాంతాకొండారెడ్డి, ఎంపీటీసీ నవాజ్‌రెడ్డి ప్రచారం చేశారు. దిర్సంపల్లి తండా కొండయపల్లి, బాసుపల్లి,అనంతరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ తిరిగి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు హన్మం తు, బీఆర్‌ఎస్ అయినాపూర్ గ్రామ కమిటి అధ్యక్షుడు రుక్మయ్య గౌడ్, హన్మంతు, భగవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**ధారూరు:** మండల పరిధిలోని మోమిన్‌ఖుర్దు, రాజాపూర్, ధారూరు స్టేషన్, నర్సాపూర్, తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాల న్నారు. కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు బాల్ రాజ్ నాయక్, కుర్వ శ్రీశైలం, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**వికారాబాద్:** కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు టైగర్ భూమోళ్ల కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మండల పరిధిలోని జైదుపల్లి , సర్పంచ్ పల్లి గ్రామాల్లో కాసాని జ్ఞానేశ్వర్‌కి మద్దతుగా, పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేయడం తప్ప ఇంకో మంచి పని చేయలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని 9 సంవత్సరాలుగా అనేక రంగాల్లో అభివృద్ధి చేస్తూ, మంచి పనులు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఫకీర్ ఖాన్, ఉప సర్పంచ్ బాల్‌రాజ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య , పార్టీ నాయకులు సత్తయ్య, వెంకటయ్య , షరీపుద్దీన్ ,అనంతయ్య , నర్సింహులు, జహంగీర్ పాల్గొన్నారు.



తాండూరు: నారాయణపూర్‌లో బీఆర్‌ఎస్ ర్యాలీ



కులకచర్ల మండలం రాంపూర్‌లో



తాండూరు: కారు గుర్తుకు ఓటేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరుతున్న ప్రమోదిని

**నవాబుపేట:** మండల పరిధిలోని చిట్టిగిద్ద అనుబంధ గ్రామమైనా చిట్టిగడ్డ, అత్తాపూర్, సాయంత్రం ఏక్‌మామిడి గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రచారాన్ని జోరుగా చేశారు. ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ కాసాని ఫొటోను ప్రజలకు పరిచయం చేసి ఓటువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీల ఫోరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, పీఏసీఎస్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ స్వరూప, బీఆర్‌ఎస్ నేతలు మధు, ఖదీర్, సుధాకర్‌రెడ్డి, పురుషోత్తం చారి కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దేముల్:** మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, బుద్దారంలో తలారి శ్రీనివాస్,గాజీపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ తలారి వీరప్ప, టి.శ్రీనివాస్ రెడ్డి, కందనెల్లి తండాలో సాగర్, తింసాన్‌పల్లి గ్రామంలో మాధవ రెడ్డి, సత్యవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, పేదలను నిండా ముంచిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాలాల:** చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. బీజేపీతో దేశానికి ఒరిగేదేమీ లేదన్నారు. కాంగ్రెస్‌తో ప్రయోజనం లేదన్నారు. ప్రజలు మరోసారి కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు యాదగిరి, రాములు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. మక్తవెంకటాపూర్ గ్రామం లో జడ్పీటీసీ రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా రాంపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు కడంపల్లి రఘు ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు.



నవాబుపేట మండలంలోని అత్తాపూర్‌లో..



పెద్దేముల్ మండల కేంద్రంలోని ఊర చెరువులో..



యాలాల మండలంలోని ఎన్నేపల్లిలో..

# కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి టౌన్, మే 7 : చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం ఆయన పరిగి మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీసీల ముద్దు బిడ్డకు అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును కారుగుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. కల్లబొల్లి మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాహెర్‌అలీ, నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, వెంకటేశ్, బల్లాల, అశోక్, గోపాల్, జాక శ్రీశైలం, నర్సింహులు పాల్గొన్నారు.

## 'మన్నె'కు మద్దతుగా ప్రచారం..



బొంరాస్‌పేట రేగడిమైలారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బొంరాస్‌పేట మే 7: బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో బీఆర్‌ఎస్ నాయ కులు, కార్యకర్తలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మెట్లకుంటలో బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రవిగౌడ్, మాజీ సర్పంచ్ కావలి నారాయణ, పార్టీ నాయకులు బండ శ్రీనివాస్, రేగడిమైలారంలో పార్టీ నాయకులు శ్యామలయ్యగౌడ్, గోవింద్‌రెడ్డి, శేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తుంకిమెట్లలో ఎంపీటీసీ తిరుపతయ్య, బీఆర్‌ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌గౌడ్, నాయకులు జలీల్, నెహ్రూనాయక్, రాజేందర్ తదితరులు ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ఎలా మోసం చేసిందో వారు ప్రజలకు వివరించారు.

# కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



ప్రచారం చేస్తున్న ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, తదితరులు

పెద్దేముల్, మే 7 : మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం నేర్పిస్తామని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గొట్లపల్లి,ఇందూరు.ఆత్కూర్ గ్రామాల్లో చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా ఆయన మాట్లాడుతూ మాదిగలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని గుర్తుపెట్టుకొని ఆ పార్టీని పాతాళంలోకి తొక్కడం ఖాయమన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లిఖార్జున్ మాదిగ, గోపాల్, శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### హిందువుల మనోభావాలను దెబ్బతీసిన

# అద్దంకి దయాకర్‌ను అరెస్టు చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ నాయకులు

కులకచర్ల, మే 7: హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌ను వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూపరిషత్ జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులకచర్లలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అద్దంకి ఒక సభలో మాట్లాడుతూ హిందువుల ఆదర్శ పురుషుడు మీచిన్నాన్ననా అని వెకిలిగా మాట్లాడటం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అద్దంకి దయాకర్ వ్యాఖ్యలను విశ్వహిందూపరిషత్ తీవ్రంగా ఖండించింది. భవిష్యత్‌లో హిందువులను, హిందూ దేవుళ్లను కించపరిచితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హిందువులకు దయాకర్‌కు క్షమాపణ చెప్పాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేత గుండుమళ్ల రాజేశ్వర్, బీజేపీ గ్రామ అధ్యక్షుడు చీపిరి శ్రీనివాస్, వార్ల ఆంజనేయులు, చీపిరి రాములు, లక్ష్మయ్య, హన్మంతు, బీరయ్య, మహేశ్‌కుమార్, వెంకటేశ్‌గౌడ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

బొంరాస్‌పేట, మే 7 : బొంరాస్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ హేమీబాయి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె తెలిపారు.

# ముమ్మరంగా వరి కోతలు

- 13 వేల ఎకరాల్లో వరి నాట్లు
- కొనుగోలు కేంద్రాలకు చేరుతున్న ధాన్యం
- మండలంలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు



బొంరాస్‌పేటలో వరి పంటను కోస్తున్న యంత్రం

బొంరాస్‌పేట, మే 7 : బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత ఏడాది కురిసిన వానలతో రెండు మండలాల్లోని చెరువులు, కుంటలు నిండాయి. వ్యవసాయ బోర్ల కింద కూడా రైతులు వరినాట్లు వేశారు. యాసంగి సీజన్‌లో రెండు మండలాల్లో కలిపి 13 వేల ఎకరాలలో రైతులు వరినాట్లు వేశారు. పంటలు చేతికి రావడంతో రైతులు యంత్రాల సహాయంతో వరి పంటలు కోస్తున్నారు. బొంరాస్‌పేట, ఏర్పుమళ్ల, మెట్లకుంట, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో వరి కోతలు జోరుగా కొనసాగు తున్నాయి. పంటలన్నీ ఒకేసారి కోతకు రావడంతో వరికోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది. పంట కోసిన తరువాత ధాన్యాన్ని ఆరబెట్టి తమ తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. తాలు లేకుండా ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలని అధికారులు చెప్పడంతో రైతులు ధాన్యాన్ని రోడ్లపైన, ఖాళీ స్థలాలలో కల్లాలు ఏర్పాటు చేసి ఆరబెడుతున్నారు. ప్రభుత్వం క్వింటాలు ఏ గ్రేడు ధాన్యానికి రూ.2203లు, సాధారణ రకం ధాన్యానికి రూ.2183లు చెల్లిస్తుంది. కొనుగోలు కేంద్రాల్లోనే కాకుండా బయట కూడా మధ్య దళారులు తక్కువ ధరకు ధాన్యం కొంటున్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్న ధరకు, మధ్య దళారులు చెల్లిస్తున్న ధరకు రూ.100లు తేడా ఉండడంతో చాలా మంది రైతులు బయట కూడా ధాన్యం అమ్ముకుంటున్నారు.

### భూగర్భ జలాలు తగ్గడంతో ఎండిన పంటలు

గత ఏడాది సెప్టెంబర్, అక్టోబరు నెలల్లో వర్షాలు కురవకపోవడంతో బోర్లలో నీటిమట్టం బాగా పడిపోయింది. దీంతో వ్యవసాయ బోర్ల కింద సాగు చేసిన పంటలకు చవరి దశలో నీరందక ఎండిపోయాయి. మండలంలోని బాపల్లి తండా, ఈర్లపల్లి, ఏర్పుమళ్ల, బురాన్‌పూర్ తదితర గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గడం వల్ల వందల ఎకరాల్లో వరి పంటలు ఎండిపోయాయి. దీనివల్ల యాసంగిలో వరిపంట దిగుబడి తగ్గే అవకాశం ఉంది.

### మండలంలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

బొంరాస్‌పేట మండలంలో యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఐకేపీ ఆధ్వర్యంలో బొంరాస్‌పేట, మెట్లకుంట, బురాన్‌పూర్, నాందార్‌పూర్, ఏర్పుమళ్ల, కొత్తూరు, నాగిరెడ్డిపల్లి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో చిల్‌ముల్‌మైలారం, చౌదర్‌పల్లి, దుద్యాల, గౌరారం, లగచెర్ల, బురాన్‌పూర్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వడిచెర్ల, తుంకిమెట్ల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. గతంలో ఓటీపీ విధానం ద్వారా ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి రైతుల ఐరిష్ తీసుకుని ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.



కల్లాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం

## తాగునీటిని సమస్యను పరిష్కరించాలని వినతి



దోమ, మే 7 : తాగు నీటి సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎంపీడీవో మహేశ్‌బాబుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని దళిత వాడలో నెల రోజులుగా తాగు నీటి సమస్య నెలకొందని, సమస్యను గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు హెచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ ఆలయంలోని హుండీ చోరీ

పెద్దేముల్, మే 7: గుర్తుతెలియని వ్యక్తులు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలోకి చొరబడి హుండీ తాళాలు పగులగొట్టి అందులో నగదును ఎత్తుకెళ్లిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానిక హనుమాన్ మందిరం భజన మండలి భక్తులు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దేవాలయానికి సం బంధించిన హుండీలో తాళాలు పగులగొట్టి అందులోని నగదును దోచుకెళ్లినట్లు తెలిపారు. రెండు సంవత్సరాల నుంచి హుండీని లెక్కించలేదని, ప్రతి సంవత్సరం సుమారు రూ.25 వేల వరకు హుండీ జమ అవుతుందన్నారు. అందులో దాదాపు రూ.50 వేల వరకు ఉండి ఉంటాయని, ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును జరుపుతున్నట్లు ఎస్ఐ కె.గిరి తెలిపారు.

### గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

కులకచర్ల, మే 7: మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభించినట్లు ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. అనంతసాగర్, గాందిర్యాల్ శివారులో వృద్ధురాలి మృతదేహాన్ని మేకల కాపరులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారని దీంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం ఉందని, మృతదేహాన్ని పరిగి ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.



యాలాల, మే 7 :బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మాటలను గడపగడపకూ చేర్చాలనే ఉద్దేశంతో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహకారంతో మైక్ ద్వారా చేర్చే వినూత్న ప్రచార కార్యక్రమాన్ని లక్ష్మీనారాయణపూర్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఏసీఎస్ వైస్ చైర్మన్ వడ్డె రాములు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కృష్ణ, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, రఘు, లాలు ముదిరాజ్, చిట్టి పటేల్ పాల్గొన్నారు.